తిరువనంతపురం వేదికగా ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకు జరుగనున్న 77వ జాతీయ సీనియర్ వాటర్‌పోలో చాంపియన్ షిప్‌లో పోటీపడనున్న తెలంగాణ మహిళ, పురుషుల జట్లు.. ఈ చాంపియన్ షిప్‌కు రోహన్‌రెడ్డి, సంజన కెప్టెన్లుగా వ్యవహరిస్తున్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 13: రైల్లో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి రూ.4,61,250 విలువ చేసే 18.450 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రైల్వే పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైల్వే డీఎస్పీ ఎస్ఎన్. జావేద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన సుదర్శన్ నహక్ (54) టీ స్టాల్ నిర్వహిస్తూ.. వచ్చిన డబ్బుతో జీవనం సాగిస్తున్నాడు. ఆ రాష్ట్రంలోని పుల్బానీలో కొంత మంది నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేస్తున్న సుదర్శన్.. సికింద్రాబాద్ మీదుగా సూరత్‌కు తరలిస్తున్నాడు. అక్కడ అవసరమైన వినియోగదారులకు ఎక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. 10 రోజుల కిందట నిందితుడు 18.450 కిలోల గంజాయిని కొనుగోలు చేసి, తన ఇంట్లో దాచాడు. ఆ గంజాయిని సూరత్‌కు తరలించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 11న ట్రాలీ బ్యాగుల్లో గంజాయిని ప్యాక్ చేసి, విశాఖ ఎక్స్‌ప్రెస్ రైల్లో బయలుదేరి.. 12వ తేదీ ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. అదే రోజు మధ్యాహ్నం నిందితుడు భవ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైల్లో సూరత్‌కు వెళ్లాల్సి ఉంది. రైలు కోసం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం-2 లో వేచి ఉన్నాడు. జనరల్ తనిఖీల్లో భాగంగా రైల్వే, ఆర్పీఎఫ్ పోలీసులు ప్లాట్ ఫారంపై తనిఖీలు చేస్తుండగా.. అనుమానాస్పద స్థితిలో సుదర్శన్ కనిపించాడు. పోలీసులు అతడి వద్ద ఉన్న బ్యాగ్‌లను తనిఖీ చేయగా.. గంజాయి బయటపడింది. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా.. నేరాన్ని అంగీకరించాడు. పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేశారు.

బైక్ పైనుంచి పడి వ్యక్తి మృతి

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 13: ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి బైక్ పైనుంచి పడి గాయాలతో మృతి చెందాడు. ఈ ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శ్రీనివాస్‌రావు కథనం ప్రకారం.. ఆర్కేపురం నివాసి పర్వత నర్సింహ (47) సెంట్రింగ్ కార్మికుడు. గురువారం మధ్యాహ్నం దీన్‌దయాల్‌నగర్ నుంచి కాకతీయనగర్ వైపు తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా.. ఓ గల్లీలో నుంచి ఒక్కసారిగా వృద్ధురాలు రోడ్డుపైకి రావడంతో సడన్ బ్రేక్ వేశాడు. వాహనం అదుపుతప్పి కిందపడి పోయాడు. దీంతో అతడి తలకు బలంగా దెబ్బ తగిలింది. స్థానికులు వెంటనే చికిత్స కోసం నేరేడ్‌మెట్‌లోని ఓ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నిర్వహణలోపం.. పదే పదే అంతరాయం

గ్రేటర్‌లో విద్యుత్ సరఫరాపై ఫిర్యాదుల వెల్లువ

సిటీబ్యూరో, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): సరిపడా కరెంట్ ఉన్నా.. అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరాను చేయడంలో విద్యుత్ శాఖ విఫలమవుతోంది. నిర్వహణ లోపం వల్లే పదే పదే వస్తున్న అంతరాయాలు విద్యుత్ వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలంటే విద్యుత్ నెట్ వర్క్‌లో నిర్వహణ, మరమత్తులే అత్యంత కీలకం. ఇప్పటికే వినియోగంలో ఉన్న విద్యుత్ నెట్‌వర్క్‌ల పనులు చేసేందుకు కాంట్రాక్టర్లను ఎంపిక చేసిన ఉన్నతాధికారులు.. వారు చేస్తున్న పనులపై సరిగా దృష్టి సారించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. డిపార్టుమెంట్‌కు సంబంధించిన పనులను కాంట్రాక్టర్లు మొక్కుబడిగా చేయడం వల్లే తరచూ సరఫరాలో అంతరాయాలకు కారణమవుతున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు. నిత్యం క్షేత్ర స్థాయిలో ఉండి విద్యుత్ లైన్లను పర్యవేక్షించాలని ఉన్నతాధికారులు ఆదేశించినా.. కింది స్థాయి అధికారులు మాత్రం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్‌పీడీసీఎల్) నిర్వహించే ప్రముఖ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 10 ఆపరేషన్స్ సర్కిళ్లలో నిత్యం ఎక్కడో ఒకచోట నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయిందనే ఫిర్యాదుల పోస్టులు చేస్తూనే ఉన్నారు.

రెండు రోజులుగా ట్విట్టర్‌లో.. వినియోగదారుల ఫిర్యాదులు

- చందానగర్‌లోని హుడా కాలనీలో విద్యుత్ సరఫరా లేదు. అర గంటకు పైగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.
- మణికొండ పోచమ్మ కాలనీలో కరెంటు లేదు.
- రెండు గంటలకు పైగా విద్యుత్ సరఫరా లేదని సైబర్ సిటీ సర్కిల్ పరిధిలోని వినియోగదారుడు సిద్ధార్థ ప్రహరాజ్ ప్రశ్నించారు.
- గచ్చిబౌలిలో పవర్ కట్ ఉంది. వెంటనే సరఫరాను పునరుద్ధరించండి. ఇలా కరెంటు పోవడం రొటీన్‌గా మారిందని మహ్మద్ అహ్మద్ అనే వినియోగదారు వాపోయారు.
- హఫీజ్‌పేటలో పవర్ పోయి రెండు గంటలయ్యింది. ఇంకా రాలేదని శివ గాదే అనే వినియోగదారుడు పోస్టు చేశారు.
- హఫీజ్‌పేట ఎస్సీబీ నగర్, నల్ల గండ్లలోని అపర్ణ ఆస్పత్రి సమీప ప్రాంతంలో గంట నుంచి విద్యుత్ సరఫరా లేదు.
- హైదర్‌నగర్ ప్రాంతంలో ఒక గంట నుంచి లోవోల్టేజీ ఉంది. ఇలా ట్విట్టర్ వేదికగా విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఇలాంటి ఫిర్యాదులను పది సర్కిళ్ల పరిధిలో పరిశీలిస్తే పదుల సంఖ్యలోనే ఉంటాయి. ఒక వైపు ప్రభుత్వం అంతరాయం లేకుండా నగరంలో విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెబుతున్నా, సోషల్ మీడియా వేదికగా మాత్రం ఫిర్యాదులు వెల్లువలా వస్తూనే ఉన్నాయి.

కమ్యూనల్ రౌడీలను బైండోవర్ చేయండి

వెస్ట్‌జోన్ సమీక్షలో సీపీ సీవీ ఆనంద్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): ఈ నెల 17న వినాయక నిమజ్జనం, 19వ తేదీన మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ శుక్రవారం వెస్ట్‌జోన్ శాంతి భద్రతలు, ట్రాఫిక్ పోలీసులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉత్సాహంగా విధి నిర్వహణలో పాల్గొనాలని సూచించారు. ఇటీవల జరిగిన ఘటనలు, ప్రస్తుతం జరుగుతున్న ఘటనల గూర్చి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు సృష్టించే వారు, కమ్యూనల్ రౌడీలపై ఫోకస్ పెట్టాలని సూచించారు. అలాంటి వారిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. సోషల్ మీడియాపై నిఘా ఉంచాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్, సమస్యాత్మకమైన వార్తలు వైరల్ కాకుండా ఎప్పటికప్పుడు కట్టడి చేస్తూ.. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్, ట్రాఫిక్-1 డీసీపీ రాహుల్ హెగ్డె తదితర అధికారులు పాల్గొన్నారు.

అక్కినేని గొప్ప నటుడు

డాక్టర్ కేవీ. రమణాచారి

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 13: ప్రముఖ సంఘసేవకులు సారిపల్లి కొండలరావు సారథ్యంలో తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో యువ కళావాహిని ఆధ్వర్యంలో డాక్టర్ అక్కినేని నాగేశ్వర రావు శతజయంతి సందర్భంగా డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ నిర్వహణలో రెండు రోజులుగా నాటక పోటీలు జరిగాయి. విజేతలకు శుక్రవారం సాయంత్రం నాంపల్లిలోని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో బహుమతుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఉభయ తెలుగు రాష్ట్ర స్థాయి పోటీలో విజేతలుగా నిలిచిన నాటికలకు నగదు బహుమతులను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నటుడు డాక్టర్ సుమన్‌కు డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు అభినయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు సారిపల్లి కొండలరావు, డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె.వి. కృష్ణ కుమారి, కళ పత్రిక సంపాదకుడు డాక్టర్ మహ్మద్‌రఫీ, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ హరీశ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

శభాష్ వంశీ..

పవర్ లిఫ్టర్‌కు సాట్స్ చైర్మన్ అభినందన

హైదరాబాద్ ఆట ప్రతినిధి: మాల్టాలో ఇటీవల జరిగిన ప్రపంచ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన యువ లిఫ్టర్ మోడెం వంశీని సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. దక్షిణాఫ్రికా వేదికగా అక్టోబర్ 4 నుంచి మొదలయ్యే కామన్వెల్త్ పవర్‌లిఫ్టింగ్ టోర్నీకి ఎంపికైన వంశీ భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని చైర్మన్ ఆకాంక్షించారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన ప్లేయర్లను గుర్తించి ప్రోత్సహించడమే తమ లక్ష్యమన్నారు. కామన్వెల్త్ టోర్నీలో పోటీపడేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని లెసినో ఫౌండేషన్ చైర్‌పర్సన్ పట్నం అనూషరెడ్డి లక్ష రూపాయల చెక్‌ను వంశీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, సాట్స్ వీసీ, ఎండీ సోనీబాలదేవి పాల్గొన్నారు.

అట్లాంటా ఉత్సవాల్లో పాల్గొనేందుకు..

బిగ్‌బాస్ విజేత పల్లవి ప్రశాంత్‌కు కోర్టు అనుమతి

హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం పాస్ పోర్టు జారీ

నాంపల్లి కోర్టులు: అక్టోబర్ 5న జరిగే అట్లాంటా ఉత్సవాలకు అమెరికా వెళ్లేందుకు కోర్టు అనుమతిచ్చింది. పాస్‌పోర్టు జారీ చేయాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు నాంపల్లిలోని 17వ అదనపు చీఫ్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ భారతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అమెరికాలోని అట్లాంటా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న బతుకమ్మ, దసరా ఉత్సవాల కోసం పల్లవి ప్రశాంత్‌కు ఆహ్వానం లభించింది. అమెరికాలో జరుగనున్న ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు అనుమతి కావాలని కోర్టును ఆశ్రయించారు. 2023 బిగ్‌బాస్ విజేతగా పల్లవి ప్రశాంత్ నిలిచిన సందర్భంగా జరిగిన ఘటనలో జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో ప్రస్తుతం ఆయన బెయిల్‌పై కొనసాగుతున్నాడు. అప్పట్లో విధించిన షరతుల ప్రకారం కోర్టుకు పాస్‌పోర్టును సమర్పించాడు. కోర్టు అనుమతి లేనిదే దేశాన్ని విడిచి వెళ్లకూడదంటూ షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. షరతులను ఉల్లంఘించకుండా ఉండేందుకు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడంతో కింది కోర్టును ఆదేశిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. హైకోర్టు ఉత్తర్వు ప్రకారం అనుమతిని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు అంగీకరించి, పాస్‌కోర్టు జారీ చేయడంతో పాటు అమెరికా వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. పల్లవి ప్రశాంత్ తరపున లక్ష్మణ్‌గంగా, డా.ఆర్.వినోద్ కుమార్, సీనియర్ న్యాయవాది వేణుగోపాల్ కోర్టుకు వాదనలు వినిపించారు. వారి వాదనలతో కోర్టు ఏకీభవించింది.

మదర్ డెయిరీ పాలకవర్గం ఎన్నిక

మదర్ డెయిరీకి ఎన్నికైన పాలకవర్గ సభ్యులు

వనస్థలిపురం, సెప్టెంబర్ 13: మదర్ డెయిరీ పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. శుక్రవారం ఎస్వీ కన్వెన్షన్‌లో జరిగిన 25వ సర్వసభ్య సమావేశంలో 4 జనరల్ స్థానాలు, 2 రంగారెడ్డి జిల్లా స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అందులో గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, కల్లెపల్లి శ్రీశైలం, పుప్పాల నర్సింహులు, బత్తుల నరేందర్‌రెడ్డి, ఆగ్రాల నర్సింహారెడ్డి, మండలి జంగయ్య గెలుపొందారు. ఇదిలా ఉంటే త్వరలో చైర్మన్‌ను ఎన్నుకోనున్నట్లు సభ్యులు తెలిపారు.

16న ఖైరతాబాద్ మహాగణపతి దర్శనం బంద్

శని, ఆదివారాల్లో పిల్లలు, వృద్ధులు, గర్భిణులు రావద్దు

ప్రత్యేక దర్శనాలకు అనుమతి లేదు

నిమజ్జనానికి 500 మంది ఫోర్స్

సైఫాబాద్ ఏసీపీ సంజయ్ కుమార్

ఏసీపీ సంజయ్ కుమార్

ఖైరతాబాద్, సెప్టెంబర్ 13: ఖైరతాబాద్ బడా గణేశ్ దర్శనాలను ఈ నెల 16వ తేదీన నిలిపివేయనున్నట్లు సైఫాబాద్ ఏసీపీ ఆర్.సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఖైరతాబాద్ పోలీసు స్టేషన్‌లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. లక్షల మంది దర్శనానికి వస్తున్నారని, మొదటి రోజు 2లక్షలు, రెండో రోజు 3లక్షలకు పైగా వచ్చారని, గురువారం ఒక్క రోజు లక్ష మంది వచ్చారని తెలిపారు. శని, ఆదివారాల్లో రెట్టింపు సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నదన్నారు. మహాగణపతి దర్శనానికి చంటి పిల్లలు, వృద్ధులు, గర్భిణులు వస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో వారిని కుటుంబ సభ్యులు తీసుకురావద్దని సూచించారు. ఇప్పటికే ప్రత్యేక దర్శనాలను నిలిపివేశామని, గణపతి చుట్టూ ఎనిమిది అడుగుల ఫెన్సింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది నిమజ్జనోత్సవానికి 500 మంది పోలీసులు విధుల్లో ఉంటారని తెలిపారు. ఎన్టీఆర్ మార్గ్‌లో తొమ్మిది క్రేన్ల ద్వారా విగ్రహాల నిమజ్జనాలు జరుగుతున్నాయన్నారు. ఈ నెల 17న ఉదయం 6 గంటలకే శోభాయాత్ర ప్రారంభిస్తారని, మధ్యాహ్నం 1.30 గంటలలోపు నిమజ్జనం పూర్తవుతుందన్నారు.

నీటి సంపులో పడి.. యువకుడి మృతి

సంపులో పడి చనిపోయిన నవీన్

నవీన్ (ఫైల్)

జవహర్‌నగర్, సెప్టెంబర్ 13: వాటర్ ట్యాంకర్ షియన్‌గా పనిచేస్తున్న ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యాప్రాల్‌లో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్ పరిధిలోని శాంతినగర్ నివాసి నవీన్ (22) యాప్రాల్‌లోని ఓం శ్రీ అపార్ట్‌మెంట్స్‌లో వాటర్ ట్యాంకర్ షియన్‌గా పనిచేస్తున్నాడు. అతడికి భార్య, కుమారుడు, తల్లిదండ్రులున్నారు. రోజువారీ విధుల్లో భాగంగా శుక్రవారం ఉదయం ఓం శ్రీ అపార్ట్‌మెంట్స్‌కు వెళ్లాడు. ఉద్యోగానికి వెళ్లిన రెండు గంటల వ్యవధిలోనే.. నవీన్ నీటి సంపులో పడ్డాడంటూ తోటి ఉద్యోగులు కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లిన కుటుంబసభ్యులు నవీన్‌ను స్థానిక ప్రైవేటు హాస్పిటల్‌కు తీసుకెళ్లగా.. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సంపులోని వాటర్ సామర్థ్యాన్ని పరీక్షించే సమయంలో ప్రమాదవశాత్తు జారి పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కుటుంబసభ్యుల రోదనలు..

ఉద్యోగానికి వెళ్లిన రెండు గంటల్లోనే కుమారుడు చనిపోయాడన్న వార్త తెలియడంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. భార్య, కుమారుడు ఆగమయ్యారని, వారికి దిక్కెవరంటూ నవీన్ తల్లిదండ్రులు ఏడుస్తుండటంతో చుట్టపక్కలవారు కన్నీటి పర్యంతమయ్యారు. నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

చందానగర్‌లో కుంగిన రోడ్డు

కొండాపూర్, సెప్టెంబర్ 13: చందానగర్ డివిజన్ దీప్తిశ్రీనగర్ కాలనీలో శుక్రవారం ఒక్కసారిగా రోడ్డు కుంగిపోయింది. ఈ కాలనీ నుంచి శాంతి నగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డులో భారీ గుంత ఏర్పడింది. ఈ రోడ్డు 5 మీటర్ల పొడవు, 2 మీటర్ల లోతుతో కుంగడంతో స్థానికులు భయభ్రాంతులకు లోనయ్యారు. వెంటనే తేరుకున్న స్థానికులు అప్రమత్తమయ్యారు. అటుగా రాకపోకలు సాగించే వాహనదారులను, పాదచారులకు హెచ్చరికలు చేస్తూ.. అధికారులకు సమాచారమందించారు. రోడ్డుకు ఆనుకుని ఉన్న ఓపెన్ నాలాలోని నీరు.. డ్రైనేజీ లైన్ మ్యాన్‌హోల్లోకి చేరుతుండటం వల్లే రోడ్డు కోతకు గురై కుంగినట్లు అధికారులు తెలిపారు. కాగా, గతంలో చేపట్టిన సివరేజ్ పనుల నాణ్యతా లోపం కారణంగానే రోడ్డు కుంగిపోయినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నిర్మాణ పనుల నాణ్యతను అధికారులు విస్మరించినట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దీప్తిశ్రీనగర్ కాలనీలో కుంగిన రోడ్డు

ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 13 (నమస్తే తెలంగాణ): సైబర్ టవర్స్ ఫ్లై ఓవర్ వద్ద కొత్త సర్వీసు రోడ్డు నిర్మాణం నేపథ్యంలో ఈ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ ఓ ప్రకటనలో తెలిపారు. సైబర్ టవర్స్, వంద ఫీట్ల జంక్షన్, కొత్తగూడ మీదుగా జేఎన్‌టీయూ, మూసాపేట వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచించారు. ఈ మార్గంలో వచ్చే వారు పర్వత్‌నగర్ జంక్షన్ వద్ద డైవర్షన్ తీసుకొని ఖైత్లాపూర్ బ్రిడ్జి మీదుగా వెళ్లాలన్నారు. ఐకియా, సైబర్ గేట్‌వే, సీవోడీ జంక్షన్ మీదుగా సైబర్‌టవర్స్ ఫ్లై ఓవర్ మీదుగా ప్రయాణించే వాహనాలు జేఎన్‌టీయూ మీదుగా వెళ్లాలన్నారు. సైబర్‌టవర్స్ ఫ్లై ఓవర్ నుంచి జేఎన్‌టీయూ వెళ్లే వారు ఎన్ గ్రాండ్ హోటల్ వద్ద డైవర్షన్ తీసుకొని, జైన్ ఎన్‌క్లేవ్ వద్ద రైట్‌కు తీసుకొని యశోద ఆస్పత్రి వెనుక రోడ్డును వినియోగించుకోవాలని సూచించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు శనివారం నుంచి 30వ తేదీ వరకు అమలులో ఉంటాయన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం
★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

కేరళ ఆయుర్వేద పంచకర్మ
★శ్రీ రామాంజనేయ కేరళ ఆయుర్వేద పంచకర్మ, పటాన్ చెరు, స్పైన్ (వెన్నుపూస) సమస్యలు, డిస్క్ ప్రాబ్లమ్స్, పర్మినెంట్ క్యూర్ చేయబడును. సంప్ర: డా. సి.మోహ్.రావ్, ఫోన్: 9441279624. NT-331761

PEST CONTROL
★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-332645

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

BUSINESS OFFER
★మంచి ప్రాఫిట్‌గల బిజినెస్‌కి బిస్కెట్స్ & జనరల్ ఐటమ్స్ హోల్‌సేల్ చేయడానికి ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్స్ కావలెను. 8106734546. NT-332644

BUSINESS
★Wanted 7 to 14 Acres of Land in R1 Zone for High-Rise Iconic Towers of 40 Floors on attractive terms, around ORR. Call: 9912188833. NT-04317

CHITS
★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-333101

TOURS & TRAVELS
★మహాదేవ టూర్స్: 20/09 చార్‌ధామ్ 26 వేలు 12 క్షేత్రా; 06/11 కాశీ 16 వేలు 7 క్షేత్రా; 25/11 రామేశ్వరం 19 వేలు 25 క్షేత్రా; 20/11 కామాఖ్యా + భూశీ 19 క్షేత్రా 30 వేలు స్లీపర్ బస్సు. @ 9908844377. NT-336713

OLD AGE HOME
★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. NT-332616

PLOT FOR SALE
★ఫ్యూచర్ సిటీ: కేవలం 8 లక్షలకే DTCP వెంచర్‌లో సామాన్యుడికి అందుబాటు ధరలో ప్లాట్ రేరా గేటెడ్. సంప్రదించండి: 9640878566. NT-336711
★DTCP Layout @ Nandiwanaparthy (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826. NT-325791
★800 Sq.yards (East & West Facing) Sale in Sanctum at Chevella. (Owner) Facing 80 Ft. Road. Phone: 7893218886, 8125590714. NT-331655
★ఘట్‌కేసర్‌లో కలిసిన HMDAలో ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-332587
★అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేకి ఆనుకొని ఫోర్త్ సిటీకి అతి చేరువలో, ఫార్మాసిటీ దగ్గర, మైసిగండి టెంపుల్ వెనకాల DTCP అప్రూవల్ లేఅవుట్‌లో గజం: 11,000/-లకే ఓపెన్ ప్లాట్లు కలవు. Ph: 9603849814. NT-332577
★Ghatkesar, Aushapur, భువనగిరి, యాదగిరిగుట్ట, Choutuppalలో HMDA వెంచర్లలో ప్లాట్లు అమ్మబడును. 50% బ్యాంకు లోన్స్ సౌకర్యం కలదు. సంప్ర: 9059909744. NT-333109
★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాంల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785. NT-331727
★కీసర బొమ్మలరామారం, HMDA లిమిట్స్‌లో గే.క. పుల్‌డెవలప్‌మెంట్స్, 4 లైన్స్ రోడ్‌కు దగ్గరలో ప్లాట్స్ కలవు. Rs. 6,000l- per Sq.yd. Ph: 9989212267. NT-335052

HMDA PLOTS
★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322. NT-336701

HOUSE FOR SALE
★G+1, Vansthalipuram, West Face, 125 Sq. yards House for Sale. 9912463727, 9985853727. NT-333054

TO-LET-COMMERCIAL
★18 Lakhs per month Sale, Top Brand Tiffins Center for Lease at Karmanghat. Contact: 9848991127 NT-334801

WANTED
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-333110
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708